
# సైటీ చైర్ పర్సన్‌గా గుత్తికొండ వంశీకృష్ణ

**పెన్ పవర్ రిపోర్టర్ చల్లపల్లి ఆగస్టు 12**

చల్లపల్లి మండలం మేకవారిపాలెం సొసైటీ చైర్పర్సన్ గా గుత్తికొండ వంశీకృష్ణ నియమితులయ్యారు ఈ సందర్భంగా వంశీకృష్ణకు టిడిపి నేత యార్లగడ్డ శ్రీనివాస రావులను పలువురు అభినందనలు తెలియజేశారు మేక వారి పాలెం గ్రామ ప్రజలు చల్లపల్లి గ్రామ ప్రజలు పలువురు టిడిపి యువ నేతలు ప్రశంసలు కురిపించారు. టీడీపీ యంగ్



డైనమిమిక్ లీడర్ గా యువ నాయకుడికి గా అందరిని ముందుండి నడిపిస్తూ ఎవరికి కష్టం వచ్చిన నేనున్నా అని ధైర్యం ఇచ్చే గుత్తికొండ వంశీకృష్ణ మరెన్నో పదవులు అధిరోహించి టిడిపిలో ఉన్నత స్థాయికి ఎదగాలని టిడిపి నేతలు అభినందించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిసి తూము వెంకటేశ్వరరావు విశ్రాంత ఈవో ఆర్డీ దాసి సీతారామరాజు బుల్ల కిషోర్ టిడిపి నేతలు పాల్గొన్నారు.

పెన్ పవర్

గుంటూరు । బాపట్ల । పల్నాడు

# కాలానుగుణంగా యువత తమ ప్రతిభాపాటవాలు మెరుగుపరుచుకోవాలి

**గతంలో ఐటీని ప్రోత్సహించిన మన ముఖ్యమంత్రి..ఇప్పుడు ఏఐ.. క్వాంటమ్ కంప్యూటింగ్ ను ప్రమోట్ చేస్తున్నారు : ప్రత్తిపాటి.**

**గ్రామీణ యువత ఆత్మన్యూనతను వీడి.. లక్ష్యసాధన దిశగా వడివడిగా అడుగులేస్తే అనుకున్నది సాధించగలరు : ప్రత్తిపాటి**

**కంపెనీలు..పరిశ్రమలు గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : ప్రత్తిపాటి**

**రాష్ట్రస్థాయి జాబ్ మేళాను ప్రారంభించి యువతను ఉద్దేశించి మాట్లాడిన మాజీమంత్రి.**









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 12**

గ్రామీణ యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని... విద్యతో పాటు ఇతర ప్రతిభాపాటవాలు పెంచుకుంటేనే యువత తాము అనుకున్నరంగాలలో రాణించగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. రూరల్ మండలం మద్దిరాలలోని సాధినేని చౌదరయ్య కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి యువతీయువకుల్ని ఉద్దేశించి మాట్లాడారు. పరిస్థితులకు తగినట్టు ప్రతిభను పెంపొందించకోవడంలో తెలుగువారే ముందుంటారు ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఎంతో ముందుచూపుతో ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, తెలుగు యువత అపారమేథస్సును ప్రపంచానికి పరిచయం చేశారని, ఇప్పుడు ఆయనే ఏ.ఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్), క్వాంటమ్ కంప్యూటింగ్, ఇతర సాంకేతికతను ప్రోత్సహిస్తున్నారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వేగంగా మార్పుల్ని గమనించి తమలోని ప్రతిభను మెరుగుపరుచుకోవడంలో తెలుగువారిదే అగ్రస్థానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రపంచంలో భారతీయులకు ఒకప్రత్యేక గౌరవ మర్యాదులన్నాయని, వారిలో తెలుగువారికి మరింత గుర్తింపు లభిస్తుందంటే కారణం.. మన మేథస్సు..మనల్ని సమర్థంగా తయారుచేసే నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**గ్రామీణ యువత నైపుణ్యాలు పెంచుకొని లక్ష్యసాధన దిశగా సాగాలి**

గ్రామీణ ప్రాంత యువత ఆత్మన్యూనతకు లోనుకాకుండా.. తమకునచ్చిన రంగంలో రాణించే దిశగా తగిన శిక్షణ తీసుకోవాలని, ఆంగ్లంపై పట్టుపెంచుకోవడం ఎవరికీ కష్టంకాదని, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడితే అందరూ మెరికల్లా తయారవుతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఉద్యోగం రావడంలేదన్న నిరాశానిస్పృహలు వీడి.. యువత లక్ష్యసాధన దిశగా వడివడిగా అడుగులేయాలన్నారు. కసి..పట్టుదల... లక్ష్య సాధన ఉంటే గ్రామీణ యువత ఏదైనా సాధించగలదని ప్రత్తిపాటి తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీలు కూడా అభ్యర్థుల ఎంపికలో గ్రామీణ యువతకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే కొన్ని నెలలు వారికి సరైన శిక్షణ ఇచ్చి, వారితో పనిచేయించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సాధినేని హనుమంతరావు, డైరెక్టర్ శివప్రసాద్, ఎంఈవో నరసింహారావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మాలెంపాటి సుబ్బారావు, గట్టినేని రమేష్, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా నైపుణ్యాధికారి ఈ.తమ్మజీరావు, ఆడిషన్ అధికారి రామాంజనేయులు, కోఆర్డినేటర్ సురేష్ తదితరులున్నారు.

## రైతులకుయూరియా సరఫరా చేయడంలో

# రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

**చల్లపల్లి పెన్ పవర్ ఆగస్టు 12**

రైతులకు యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వక్కలగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రైతుకు అవసరమైన యూరియాను కూటమి ప్రభుత్వం సకాలంలో అందించలేక పోయిందన్నారు. రైతులంతా సహకార సంఘాల వద్ద పడికాపులు కాస్తున్నారని, లోడ్ వచ్చిన అరగంటకే యూరియా అయిపోవడంతో రైతులు నిరుత్సాహంగా వెను దిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదనవెలి బుచ్చరు. ఎకరాకి ఒక బస్తా యూరియా అవసరముండగా ఒక్కొక్కరికి అర బస్తా, పావు బస్తా సరఫరా చేస్తున్నారని విమర్శించారు. పేపర్ల ప్రకటనకు మాత్రం యూరియా కొరతలేదని నాయకులు, అధికారులు చెబుతున్నారని, మరి రైతులంతా సహకార సంఘాల వద్ద పడి కాపులు ఎందుకు పడుతున్నారని ప్రశ్నించారు. ఎంత విస్తీర్ణంలో వ్యవసాయం చేస్తున్నారు... ఎంత ఎరువు అవసరం ఉందనే విషయం అధికారులకు తెలిసి కూడా సరిపడా యూరియాని ఎందుకు సరఫరా చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కౌలు రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉందని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులకు కావాల్సిన మోతాదులో యూరియా సరఫరా చేసే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రామారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందస్తుగా నాట్లేసామనే ఆనందంలో రైతులు ఉండగా యూరియా కొరత రైతుల నడ్డి విరిచిందని ఎద్దేవా చేశారు. సహకార సంఘాల వద్ద రైతులకు కావలసినంత యూరియా సరఫరా చేయకపోవడంతో ఒక్కొక్క రైతు రెండు మూడు సార్లు తిరిగి యూరియా తీసుకోవాల్సి వస్తుందని దాంతో రవాణా ఖర్చులు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడు ఏదో ఒక విపత్తు రైతును ముంచుతుంటే ఈ ఏడాది యూరియా రూపంలో విపత్తు వచ్చిందని విమర్శించారు. ప్రతీ సారి ప్రకృతి వల్ల విపత్తు సంభవిస్తే.... ఈ సారి పాలకుల నిర్లక్ష్యం వల్ల సంభవించిందని ఆయన పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిన వారికి సరైన అవగాహన లేక రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నాడా లేడా అనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎంత విస్తీర్ణంలో వ్యవసాయం జరుగుతుంది దానికి ఎంత యూరియా అవసరమవుతుందనేది పూర్తి లెక్కలు ఉంటాయని కానీ దానికి తగ్గట్టు ఎరువులు అందించలేకపోతున్నారన్నారు. కనీసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘాలకు పూర్తిస్థాయిలో ఎరువులు సప్లై చేయడం లేదని, అరకొరాగా పంపుతున్న ఎరువులు రైతులందరికీ అందడం లేదని విమర్శించారు. పాస్ పుస్తకాలకు ఆధార్ లింకు లేపోతే రైతులను తిప్పి పంపిస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమమే ముఖ్యమని ఊదరగొట్టే ప్రభుత్వాలు రైతులకు తగిన న్యాయం చేయలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వేమూరి రత్నగిరి రావు మల్లు పెద్ది బోసు లు పాల్గొన్నారు.



# గంజాయి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి- ఎస్పీ సతీష్ కుమార్






**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.12**

గుంటూరులోని పోలీస్ కళ్యాణమండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మరియు ఈగల్ సెల్ ఎస్పీ నగేష్ కుమార్ గంజాయి దహన ప్రక్రియకు సంబంధించి వివరాలు వెల్లడించడం జరిగింది. ఎం.వి.చారి, ప్రెసిడెంట్ (ఆపరేషన్) జిందాల్ ప్లాంట్ వారి సహకారంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఫైర్ సర్వీసెస్, హెల్త్ డిపార్ట్మెంట్ వారి పర్యవేక్షణలో ఎన్ సి బి. నార్కోటిక్ కంట్రోల్ బోర్డు వారి నిబంధనలకు అనుగుణంగా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని గంజాయి దహనం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 2016 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు 17 పోలీస్ స్టేషన్లలో నమోదైన 113 కేసుల్లో సీజ్ చేసిన 1868 కేజీల గంజాయి(ఆకు), 2.233 లీటర్ల గంజాయి (ద్రవము), 0.023 గ్రాముల ఎం డి ఎం ఏ, ఇతర సింథటిక్ మాదక ద్రవ్యాలను చట్టప్రకారం ప్రణాళిక బద్ధంగా నల్లపాడు పోలీస్ పరిధిలోని ఓబులనాయుడు గ్రామ సమీపాన గల జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ నందు దహనం చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం (2025) గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 44 కేసులు నమోదు చేయబడ్డాయి.ఈ మొత్తం కేసుల్లో కలిపి 143.96 కిలోల పొడి గంజాయి, 1.172 లీటర్ల ద్రవ గంజాయి, 500 గ్రాముల హైడ్రో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలను తక్కువ పరిమాణంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసుల్లో మొత్తం 219 మంది వ్యక్తులు నిందితులుగా ఉండగా వారిలో 173 మందినీ అరెస్టు చేయడం జరిగినది. మొత్తం 219 మంది వ్యక్తుల వయస్సు 14 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండగా వారిలో 107 మంది 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు ఉండటం గమనార్హం.భవిష్యత్తులో వీరి కార్యకలాపాలను అరికట్టడానికి గంజాయి సంబంధిత నేరాలకు పాల్పడే వారికి తక్షణమే శిక్షలు విధించుటకు పి ఐ టి ఎన్ డి పి ఎస్. యాక్ట్ అనే చట్టం ఉన్నది.ఈ చట్టం కింద తరచూ గంజాయి, సంబంధిత నేరాలకు పాల్పడే వారిపై ఒక సంవత్సరం వరకు వారికి జైలులో పెట్టగలుతాము.ఇప్పటివరకు పి ఐ టి. ఎన్ డి పి ఎస్. చట్టం కింద చర్యలు తీసుకోవడానికి 15 మంది (తరచూ గంజాయి సంబంధిత నేరాలకు పాల్పడే వారిని) గుర్తించడం జరిగింది.వీరిలో 11 మందిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, ఇతర 6 ప్రతిపాదనలు ప్రక్రియలో ఉన్నాయి.

ఈగల్ వారి సమన్వయంతో కొన్ని దాడులు నిర్వహిస్తున్నాయి.పాత నేరస్తులపై నిఘా పెట్టడం జరిగింది.రెండు లేదా అంతకంటే ఎక్కువ కేసుల్లో పాల్గొన్న 82 మందిని గుర్తించి, వీరిలో 10 మందికి జియో టాగింగ్ పెట్టీ వారు ఎవరెవరితో కలుస్తున్నారు?, ఎక్కడెక్కడి వెళు_న్నారు.?ఏజెన్సీ ప్రాంతాల్లోకి ఏవైనా వెళ్తున్నారా? అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నాము.మన రాష్ట్రంలో గంజాయి సాగులేదని చెప్పవచ్చు.మన పొరుగు రాష్ట్రమైన ఒడిశాలోని కోరాపూర్, మల్కాన్ గిరి మొదలగు ప్రాంతాల నుండి గంజాయి సరఫరా అవుతుంది డీజీపీ ద్వారా ఆ రాష్ట్రానికి ఈ విషయాన్ని తెలపడం జరిగింది. గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 36 మాదకద్రవ్య దుర్వినియోగ హాట్‌స్పాట్‌లు గుర్తించబడ్డాయి.ఈ ప్రదేశాలలో కఠినమైన నిఘా నిర్వహించబడుతోంది.అదే విధంగా నగర శివారులోని నిరుపయోగంగా, పాడు పడిన స్థితిలో ఉన్న భవనాలను, నిర్మాణాలను కూల్చివేయాలని మున్సిపల్ అధికారులకు తెలపడం జరిగింది. లైటింగ్ లేని ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని, కొన్ని సున్నిత ప్రాంతాల్లో సి సి టి వి. కెమెరాలు కూడా ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈగిల్ క్లబ్‌లు జిల్లాలోని వివిధ స్థాయిల విద్యా సంస్థలలో ఇప్పటివరకు మొత్తం 839 (పాఠశాలలు- 768ష71 కళాశాలలు) ఈగిల్ క్లబ్‌లు స్థాపించబడ్డాయి.

అవగాహన కార్యక్రమాలు . జిల్లాలోని అన్ని విద్యా సంస్థలలో 120 మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డ్రోన్ నిఘా . బహిరంగ ప్రదేశాలు, ఐసోలేషన్ మండలాలు మరియు ఇతర దుర్బల ప్రాంతాలలో డ్రోన్ నిఘా నిర్వహించబడుతోంది. కేసుల నమోదును సత్వరమే చేపట్టాలి. అన్ని ఎస్ హెచ్ ఓ. లకు సకాలంలో సూచనలు జారీ చేయబడ్డాయి. ఎన్ డి పి ఎస్. చట్టంలోని సెక్షన్లు 42, 50, 52 కింద నిర్దేశించిన విధానాన్ని అనుసరించడం ద్వారా ఎటువంటి విధానపరమైన జాప్యాలు లేకుండా ఎన్ డి పి ఎస్-సంబంధిత కేసుల ఉచిత మరియు చురుకైన నమోదును నిర్ధారించడం. ఈగల్ విభాగం ఎస్పీ నగేష్ బాబు కామెంట్స్ ఈగల్ విభాగం ఏర్పడిన నాటి నుండి ఎన్ఫోర్స్మెంట్ విభాగాల సహకారంతో ఇప్పటి వరకూ 68 వేల కిలోల గంజాయి సీజ్ చేయడం జరిగింది.వీటిని ధ్వంసం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈగల్ ఏర్పాటు అయిన తర్వాత గంజాయి నిర్మూలన కోసం ఎన్ఫోర్స్మెంట్ తో పాటు డ్రగ్స్ వద్దు బ్రో, సేఫ్ క్యాంపస్ జోన్, ఆపరేషన్ ఎన్ ఆర్ ఐ. స్టడ్స్ వంటి ఎన్నో నూతన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఒకప్పుడు అల్లూరి సీతారామరాజు జిల్లాలో దాదాపుగా పదివేల ఎకరాల్లో ఎంజాయ్ సాగు చేస్తుండగా ఇప్పుడు దాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా ఎటువంటి సాగు లేకుండా ప్రభుత్వ సహకారంతో నిర్మూలించడం జరిగింది. ఆపరేషన్ చైతన్యం అనే నూతన కార్యక్రమంతో హోంమంత్రి ప్రోత్సాహంతో ఆయా ప్రాంతాల్లోని రైతులకు ప్రత్యామ్నాయ పంటలు పండించుకోవడానికి అవగాహన కల్పించడం జరిగింది. ఆపరేషన్ హాట్ స్పాట్ అనే కార్యక్రమంతో కూడా ఈమధ్య ఎస్పీ తో తెనాలిలో కొన్ని హాట్స్పాట్ ను పరిశీలించడం జరిగింది.ఆయా ప్రాంతాల్లో పోలీస్ నిఘా పెంచే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ విధమైన పలు కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో గంజాయి నిర్మూలన పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది. నార్కొటిక్ కంట్రోల్ బోర్డ్ వారి నిబంధన ప్రకారం నేడు ఈ గంజాయిను దహనం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ రవి కుమార్ , సిసిఎస్ డిఎస్పి శివాజీ రాజు , డిటిసి. సీఐ రాజశేఖర్ రెడ్డి , ఈగల్ సీఐ విక్టర్ ,మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు ,నల్లపాడు సీఐ వంశీధర్ , వట్టి చెరుకూరు సీఐ రామా నాయక్ , పెదకాకాని సీఐ నారాయణ స్వామి ,ఇతర పోలీస్, రెవెన్యూ, హెల్త్, ఫైర్ సర్వీసెస్ అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని నిర్మాణానికి విరాళం



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 12**

పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన కాసా నాగేంద్రమ్మ అనే వృద్ధురాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి విశేషమైన సహకారం అందించారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల తనకున్న మక్కువతో, స్వచ్ఛందంగా సోమవారం సాయంత్రం రాజధాని అమరావతి సచివాలయానికి చేరుకొని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిశి రూ. 2,00,116 చెక్కును విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆమె అందించిన విరాళ చెక్కును స్వీకరించిన ముఖ్యమంత్రి, ఆమె సాయస్ఫూర్తిని కొనియాడారు. అనంతరం అయన మాట్లాడుతూ, రాష్ట్ర పురోగతికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, కాసా నాగేంద్రమ్మ వంటి ఉదారహృదయులు అందించే ప్రోత్సాహం తమకు ప్రేరణ అని ముఖ్యమంత్రి అభినందించారు. అనంతరం ముఖ్యమంత్రి, కాసా నాగేంద్రమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద బాబు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని దారి మళ్లిస్తున్న రేషన్ డీలర్లు -రాచకొండ లక్ష్మయ్య




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.12**

గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేసిన దొంగలను పట్టుకోవాల్సిన అధికారులు ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చినా కూడా ఇప్పుడు రేషన్ డీలర్లతో చేతులు కలిపి రేషన్ డీలర్ దగ్గరికి బియ్యాన్ని తేకుండా గూడెం దగ్గర నుంచే దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు, రేషన్ డిపోల దగ్గర కొద్దిగా తీసుకువచ్చి వాటిని వారికి అనుకూలంగా ఉండేవారికి వారికి సహకరించే వారికి ఆ బియ్యం ఇవ్వటం జరుగుతున్నది. మిగిలిన వారికి ఎనిమిదో తారీకు నుంచే అయిపోయినాయి అని బోర్డులు పెడుతున్నారు ఇది మంచి పద్ధతి కాదు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేటానికి ఈ రేషన్ డీలర్లు క్రమంగా దోపిడి చేస్తున్నారు, దీన్ని తీవ్రంగా ఖండిస్తూ నేను పత్రికాపూర్వకంగా ఆ శాఖ మంత్రి కి తెలియపరుస్తున్నాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దీని పరిశీలించాలని దీనిపై విచారణ జరిపిన ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్య తీసుకోవాలని లేకపోతే ఈ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భావిస్తున్నాను, రేషన్ డీలర్ ఈ అక్రమాన్ని అరికట్టకపోతే ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని ఈ పత్రిక పూర్వకంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన పిఎసిఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు





**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 12**

వేటపాలెం మండలం పందిళ్ళపల్లి పిఎసిఎస్ చైర్మన్ గా నియామకమైన పల్లపోలు శ్రీనివాసరావు, డైరెక్టర్ ఏరాసు బసవేశ్వరరావుతో కలిసి చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్యను కలిసి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి పట్ల బాధ్యతతో నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ పోలకం చంద్రశేఖర్, చీరాల పిఎసిఎస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ, స్థానిక నాయకులు పండి నరసింహారావు, వైనం సాంబయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా.. భారతదేశ కీర్తిప్రతిష్ఠలు..

# శక్తిసామర్థ్యాలకు ప్రతీక...










***చిలకలూరిపేట పట్టణ వీధుల్లో కోలాహలంగా సాగిన తిరంగా ర్యాలీ***

***యువతతో కలిసి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి***

***బలమైన నాయకత్వంతోనే దేశమైనా.. రాష్ట్రమైనా సుస్థిర ప్రగతి సాధించగలవు : ప్రత్తిపాటి.***

***ప్రధాని మోదీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిభాసామర్థ్యాలు,***

***నాయకత్వ పటిమే అందుకు నిదర్శనం : ప్రత్తిపాటి***

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 12**

చిలకలూరిపేట: బలమైన, సమర్థవంతమైన నాయకత్వంతోనే దేశమైనా...రాష్ట్రమైనా సుస్థిరప్రగతిని సాధించగలవని, అందుకు ప్రబల నిదర్శనం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల సమర్థవంత పాలన, నాయకత్వపటిమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలకలూరిపేట పట్టణ వీధుల్లో 350 అడుగుల భారీ జాతీయ జెండాతో యువత జయజయ ధ్వానాలతో కోలాహలంగా సాగిన తిరంగా ర్యాలీని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. భారత్ సహకారం లేకుండా ఏ దేశం మనుగడ సాగించలేదు దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ పిలుపుమేరకు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ ప్రతి భారతీయుడు గర్వించే కార్యక్రమమని, దేశ కీర్తిప్రతిష్ఠలు...శక్తిసామర్థ్యాలకు ఇది గొప్ప ప్రతీకని ప్రత్తిపాటి చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వమైన భారతజాతి మొత్తం మోదీ నాయకత్వంలో ఒకే మాటపై నిలిచి ఉందని, దేశం మనకేం చేసిందని కాకుండా.. ప్రతి ఒక్కరూ తాము దేశానికి ఏంచేశామో గుండెలపై చేయి వేసుకొని ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రధాని నాయకత్వంలో భారత్ ఇతర దేశాల ఆర్థికాభివృద్ధిని అధిగమిస్తూ దూసుకుపోవడం భారతీయులు గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటిచెప్పారు. 2028 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో కచ్చితంగా మూడోస్థానానికి చేరుతుందన్న ప్రత్తిపాటి..భారత్ సహకారం లేకుండా ఏ దేశమూ మనుగడ సాగించలేదని తేల్చిచెప్పారు. పొరుగుదేశాలు ఎంతగా కవ్విస్తున్నా.. మోదీ నాయకత్వంలోని భారతావని సంయమనం.. సహనంతో వ్యవహరిస్తోందన్నారు.

**నాయకత్వం బలంగా ఉంటేనే..**
**దేశం, రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతాయి**

నాయకత్వం ఎంత బలంగా ఉంటే .. దేశమైనా, రాష్ట్రమైనా అంత త్వరితగతిన అభివృద్ధి చెందుతాయి అనడానికి మోదీ, చంద్రబాబు నాయకత్వాలే ఉదాహరణని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకుల విధ్వంసంతో సర్వంకోల్పోయిన రాష్ట్రాన్ని తిరిగి ప్రగతిబాట పట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అటు కేంద్రంతో, ఇటు ఇతర దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతమవ్వడం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరమన్న ప్రత్తిపాటి, పరిశ్రమలు.. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఏడాది పాలనలోనే ప్రపంచప్రఖ్యాత కంపెనీలు..సంస్థలు రాష్ట్రంవైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న విధానాలతో ముందుకు సాగుతున్నారన్నారు. చంద్రబాబు ముందుచూపు, పనితీరు, ఆలోచనావిధానమే రాష్ట్రానికి ఒక మంచి దశదిశను చూపుతుందన్న ప్రత్తిపాటి, తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలంటే ప్రజలందరూ ముక్తకంఠంతో చంద్రబాబు నాయకత్వానికి జై కొట్టాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. జగన్ దుర్మార్గపాలనలో ఎంత నష్టపోయారో ప్రజలు ప్రతిక్షణం ఆలోచించాలన్నారు. తిరంగా ర్యాలీలో యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న ప్రత్తిపాటి.. భారత్ మాతా కీ జై.. మేరా భారత్ మహాన్ .. నినాదాలతో ప్రజలను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక, కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, వివిధ హోదాలలో నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ సిఐ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల కోసం చంద్రబాబు నాయుడు హామీ నిలబెట్టుకున్నారు -ఎమ్మెల్యే గళ్ళా మాధవి






**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.12**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నేతృత్వంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నాయీ బ్రాహ్మణ సోదరుల ఆర్థికాభివృద్ధి, గౌరవ వృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరీ%--%11 సర్వీస్ కింద గుర్తింపు పొందిన 40,808 సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించట్టాన్ని హర్షిస్తూ, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో గుజ్జనగుండ్ల నాయి బ్రాహ్మణ కాలనీ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నాయిబ్రాహ్మణ సోదరులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తోందని, ప్రజల సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒకొక్కటిగా నెరవేర్చుతోందని, నాయీ బ్రాహ్మణుల గౌరవం, జీవన ప్రమాణాలను పెంచడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని, ఇందులో భాగంగా నేడు సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇది తమ ప్రభుత్వానికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధికినిదర్శనమన్నారు. ఈ పథకం వల్ల ఏటా ప్రభుత్వంపై ?100.20 కోట్లు భారం పడనుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధి %--% ఇవే లక్ష్యాలుగా పెట్టుకొని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒకొక్కటిగా నెరవేర్చుతోందని, అలాగే దేవాలయాల్లో కేశఖండన చేసే నాయీ బ్రాహ్మణులకు ఇంతవరకు నెలకు ?20,000గా ఉన్న గౌరవ వేతనాన్ని ?25,000కు పెంచుతూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఆదరణ పథకాన్ని నిర్వీర్యం చేశారని, మహిళా క్షౌరకుల వ్యవస్థను పక్కన పెట్టారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. 5.5 లక్షల నాయీ బ్రాహ్మణులలో కేవలం 38 వేల మందికే చేదోడు పథకం అమలు చేశారని, గత ఐదేళ్లలో జగన్ రెడ్డి చేసిన అన్యాయాలను సరిదిద్దుతూ, నాయీ బ్రాహ్మణుల గౌరవం పునరుద్ధరించడమే మా లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వీరయ్య, కొమ్మూరి శ్రీధర్,ప్రభుదాస్,మల్లాది రత్తయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూరు, పెదలంక గ్రామాలలో పొలం పిలుస్తోంది






**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 12**

భట్టిప్రోలు మండల పరిధిలోని వెల్లటూరు,పెదలంక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి వి బుష్ మాట్లాడుతూ ప్రతీ రైతూ తప్పనిసరిగా పంట నమోదు చేయించు కోవాలని తెలియ చేశారు. సంబాధిత పత్రాలు తీసుకుని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు వారికి అందచేయాలని చెప్పారు.పంటల భీమాకి ప్రీమియం చెల్లింపు గడువు ఆగష్టు 15 తో ముగుస్తుంది కావున రైతులు గమనించాలని కోరారు.తరువాత ఆయా గ్రామాల్లో పసుపు,గుమ్మడి పంటలను పరిశీలించి, వాటి యాజమాన్య పద్ధతులును వివరించారు.ఈ కార్యక్రమంలో విహెచ్ ఏ లు సాగర్,జ్యోతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 12**

విద్యార్థులు అల్బెండజోల్;మాత్రలను తప్పక వేసుకొని నులిపురుగులను నివారించుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని వైద్యాదికారి డా. రమ్య అన్నారు. కారంపూడి మండల కేంద్రం బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో; వైథ్యాధికారి డా. రమ్య, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంఈఓ -2 రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా వైద్యాదికారి డా. రమ్య మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్నిపురస్కరించుకొని;మండలంలో 0-19 ఏళ్ళలోపున్న విద్యార్థులు సుమారు 8669వేల మంది ఉండగా వారిలో అందుబాటులో ఉన్న 72802 మందికి మాత్రలను పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన విద్యార్థులకు ఈ నెల 20 న అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో డా. లక్ష్మీ మౌనిక, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ మల్లయ్య, ఎస్.కె మస్తాన్వలి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.



# చిన్నారుల ఆరోగ్యం నులిపురుగుల మందులు వాడాలి -తాసిల్దార్ శ్రీనివాసరావు





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 12**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో'జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం'ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టిప్రోలు రెవెన్యూ తాసిల్దారు ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ శాంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా,పిల్లల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన నులిపురుగుల నివారణ గురించి తాసిల్దార్ శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో భాగంగా, పాఠశాల విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణకు ఉపయోగించే ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పిల్లల్లో నులిపురుగుల వల్ల కలిగే పోషకాహార లోపం,రక్తహీనత వంటి సమస్యల నివారణకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తాసిల్దార్ తెలిపారు. పిల్లలు పరిశుభ్రత పాటించడం,ఆహారం తినే ముందు చేతులు కడుక్కోవడం వంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు, వైద్యశాల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దాసరి శేషసాయి ప్రియాంక మరణం అత్యంత బాధాకరం -ఆళ్ళ హరి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.12**

కాపు , తెలగ , బలిజ సమైక్య జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు , సామాజిక , పర్యావరణ వేత్త దాసరి రాము గారి కుమార్తె దాసరి శేషసాయి ప్రియాంక అకాల మరణం అత్యంత బాధాకరమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం దైవ చింతనలో , సమాజ సేవలో గడిపే రాము ఇంట ఇంతటి విషాదం నెలకొనటం దురదృష్టకరమన్నారు. డాక్టర్ కోర్స్ చదువుతున్న శేషసాయి ప్రియాంక మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రా%ళి%తికి గురించేసిందని . ఆమె ఆత్మకు సద్గతి కలగాలని అయన భగవంతుడిని కోరుకున్నారు. దాసరి రాము కుటుంబానికి ఆళ్ళ హరి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన చల్లపల్లి ప్రముఖులు





**చల్లపల్లి పెన్ పవర్ ఆగస్టు 12**

మచిలీపట్నం ఆంధ్ర హాస్పిటల్ లో కుమార్ అనే వ్యక్తికి (షుగర్ ఎక్కువగా ఉండటం వల్ల)కాలుకు సర్జరీ కోసం ఏ-పాజిటివ్ బ్లడ్ కావాలని రెండు యూనిట్స్ మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ సంప్రదించగా ,,, గ్రూపులో పెట్టిన వెంటనే స్పందించి చల్లపల్లికి చెందిన నరసింహారావు,(రిటైర్డ్ ఎంప్లాయ్)కస్తూరి శ్రీనివాసరావు ను సంప్రదించారు. వెంటనే స్పందించిన నరసింహారావు 45 వ సారి శ్రీనివాసరావు 24 వ సారి స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు తక్షణమే అంగీకరించి మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేశారు. గత కొన్నేళ్ళ నుంచి రక్తదానం పట్ల ప్రజల్లో నిత్యం అవగాహన కలిగిస్తూ తాను క్రమంతప్పకుండా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నామని రక్త దాతలు అన్నారు.. ఈ సందర్భంగా పేషంట్ బంధువులు మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ తరపున ధన్యవాదములు.

## పేకాటరాయుళ్ల నుండి రూ 1,40,520/- నగదు స్వాధీనం

**చిన్నగంజాం,పెన్ పవర్,ఆగస్టు 12**

చిన్నగంజాం మండలం కుంకుడుచేట్లపాలెం నందు పేకాట స్థావరంపై ఇంకోల్లు సిఐ రమణయ్య ఆద్వర్యంలో మండల ఎస్సై రమేష్ పర్యవేక్షణలో పోలీసులు మెరుపు దాడి చేసి 10 మంది నిందితులను రెడ్ హ్యాండ్ గా పట్టుకుని అరెస్టు చేసారు. మండల ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుంకుడుచేట్లపాలెం నందు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 10 మంది పేకాట రాయుళ్లతోపాటు రూ.1,40,520/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విరిపై కేసు నమోదు చేసి కోర్ట్ కు హాజరు పరచనున్నట్లు వెల్లడించారు. మండలంలో ఏవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ హెచ్చరించారు.



## గుంటూరు ఆర్క హాస్పటల్లో స్కాల్ప్ కూలింగ్ డివైస్ నూతన ఆవిష్కరణ

**పెన్ పవర్,గుంటూరు: ఆగస్ట్ 12**

క్యాన్సర్ ట్రీట్మెంట్ ద్వారా రోగులలో జుట్టు ఊడిపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కోసం గుంటూరు ఆర్క క్యాన్సర్ హాస్పటల్ నందు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కాల్ప్ కూలింగ్ డివైస్ ను అందుబాటులో తీసుకురావడం జరిగిందని డైరెక్టర్ ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ పవన్ రాఘవరెడ్డి తెలియజేశారు. మంగళవారం స్థానిక ఆర్క హాస్పటల్ నందు స్కాల్ప్ కూలింగ్ డివైస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సుందర చారి, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజు నాయుడు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో రూపొందించిన కీమోథెరపీ సమయంలో తల చర్మ ఉష్ణోగ్రతను నియంత్రించి జుట్టు రాలడాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చికిత్స సమయంలో వచ్చే మానసిక ఒత్తిడి అధిగమించడంతోపాటు రోగులు తమ రూపాన్ని స్థిరంగా నిలుపుదల చేసుకోవడానికి చికిత్స ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యంగా గుంటూరు నగరంలో మొట్టమొదటిసారి ఈ అధునాతన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన ఆర్క హాస్పిటల్స్ సిబ్బందిని ప్రత్యేకంగా అతిధులు అభినందించారు. డాక్టర్ పవన్ రాఘవరెడ్డి మాట్లాడుతూ కీమోథెరపీ సమయంలో తల చర్మం ఉష్ణోగ్రతలను తగ్గించడం ద్వారా రక్తప్రసరణ నియంత్రించి హెయిర్ ఫాలికల్స్ కి కీమో ప్రభావం తక్కువ చేస్తుందని అంతేకాకుండా జుట్టు పెరుగుదల చికిత్స అనంతరం వేగంగా ఆరోగ్యంగా జుట్టు పెరగడానికి తోడ్పడుతుందని క్యాన్సర్ రోగులు తమ రూపాన్ని నిలబెట్టుకోవడం ద్వారా వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించుకునేందుకు మరియు రోగులకు ఎటువంటి అదనపు నొప్పి లేకుండా కీమో థెరపీతో పాటు దీని సేవలు చేయటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్క హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్లు డాక్టర్ హేమంత్ మాకినేని, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ హిమనీ, డాక్టర్ మద్ది శరత్ కుమార్, మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ మన చేతుల్లోనే -దళిత బహుజన రిసోర్స్ సెంటర్





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,12**

డెంగ్యూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ యన్.శ్రీలత తెలిపారు.ఇటీవల భట్టిప్రోలు మం డలంలో డెంగ్యూ కేసులు నమోదైన నేపథ్యంలో మండలంలో ప్రజలకు చైతన్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళీ గారి సూచనల మేరకు డిబిఆర్సి ఈ మండలంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలు క్రీస్తు లూథధరన్ చర్చి వద్ద మహిళలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ , వర్షాల కారణంగా దోమలు పెరు గుచున్న నేపథ్యంలో ఇంటి చుట్టు పక్కల మురుగునీరు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని దోమలు పెరుగుదలను నియంత్రించాలని దోమతెరలు వినియోగించాలని సూచించారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ నీటి తొట్టెలలో వాడని వస్తువులలో దోమల లార్వా నిల్వ ఉన్న నీటిని పారబోయించి తగు సూచనలు చేశారు. ఈ కార్య క్రమం లో భట్టిప్రోలు మండల హెల్త్ అసిస్టెంట్ కే. కుమారి, ఆశ వర్కర్లు రమాదేవి,వెంకటేశ్వరమ్మ, గాయత్రి ప్రమీల డిబిఆర్సి ప్రతినిధులు భగవాన్ దాస్, ఆనంద్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా సుపరిపాలన తొలి అడుగు







**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 12**

చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమం నారాయణ రావు నగర్ 67 68 బూతు నందు జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల అమల తీరు, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగినది.. ఆగస్టు 15 నుంచి " స్త్రీ శక్తి" పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నారని తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం నాయకులు బొబ్బ గోవర్ధన్, నాగాయలంక మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు , కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, యూనిట్ ఇన్చార్జులు పటాన్ జిలాని, గుడివాక పుండరీకాక్షుడు , బూత్ ఇంచార్జ్ అమీన్ బేగ్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ ఇబ్రహీం, కోట సాయి,మేడికొండ రవిబాబు, హరీష్, భక్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.


## గవర్నర్ అబ్దుల్ నజీర్కు ఎమ్మెల్యే నసీర్ ఘన స్వాగతం

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.12**

గుంటూరు నగర పర్యటనకు మంగళవారం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ ఘన స్వాగతం పలికారు. "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ" వారి ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ ప్రాజెక్ట్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అబ్దుల్ నజీర్ విచ్చేశారు.




## సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 12**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం నాడు నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం సహాయ నిధి ద్వారా 19 మంది లబ్ధిదారులకు రూ.14,80,000/- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన చెక్కులను తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అమూల్యమైన సేవలకు ఆపన్న హస్తం



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు12**

నిరంతరం ప్రజా రక్షణ కోసం కృషి చేసే పోలీసు సిబ్బందికి అండగా ఉంటామని పల్నాడు జిల్లా అదనపు పోలీసు అధికారి (పరిపాలన) జె.వి. సంతోష్ మంగళవారం నాడు ఒక ప్రగటనలో చెప్పారు. మాచవరం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ ది 02.06.2025న అనారోగ్యంతో కన్నుమూసినారు. హెడ్ కానిస్టేబుల్ (3435) కె. రమేష్ బాబు కన్నుమూయాటంతో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకునేందుకు, పోలీస్ సిబంది ఒక అడుగు ముందుకువేసి తన తోటి మిత్రుడు కె. రమేష్ బాబు భార్య తేజస్వి కి ఒక లక్ష రూపాయల చెక్కును అదనపు పోలీసు అధికారి జె.వి. సంతోష్ చేతులమీదుగా పోలీసు సంఘం తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులు టి. మాణిక్యాలరావు, మరియు పోలీస్ సిబంది పాల్గొన్నారు.

## విశ్వశాంతిలో చిన్నారులకు ఆల్బెండో జోన్ మాత్రలు పంపిణీ





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 12**

భట్టిప్రోలులోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మంగళవారం 'జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం' ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టిప్రోలు గ్రామ పంచాయతీ అధ్యక్షులు ధారా రవి కిరణ్మయి చెన్నయ్య మరియు ఎమ్మెల్ హెచ్పి బ్యూలా హాజరయ్యారు.ఈ సందర్భంగా,పిల్లల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన నులిపురుగుల నివారణ గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో భాగంగా,పాఠశాల విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణకు ఉపయోగించే ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.పిల్లల్లో నులిపురుగుల వల్ల కలిగే పోషకాహార లోపం,రక్తహీనత వంటి సమస్యల నివారణకు ఈ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని అధ్యక్షులు తెలిపారు. పిల్లలు పరిశుభ్రత పాటించడం,ఆహారం తినే ముందు చేతులు కడుక్కోవడం వంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఎం.పి. వెంకటరావు మరియు ప్రధానోపాధ్యాయులు ఫణి పార్ధ సారధి మరియు వెంకటప్పయ్య లు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, వారి చదువుపై మరింత దృష్టి సారించగలుగుతారని అన్నారు.

# ఘనంగా పట్టెం కోటేశ్వరమ్మ 21వ వర్ధంతి వేడుకలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 12**

స్థానిక భట్టిప్రోలు మండల టి.ఎం.రావు హై స్కూల్ లో ఈ రోజున పట్టెం కోటేశ్వరమ్మ 21వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.పట్టెం కోటేశ్వరమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమార్తె డాక్టర్ పాపోలు రమాదేవి సౌజన్యంతో పట్టెం కోటేశ్వరమ్మ భోజనశాల 2014లో హైస్కూల్ ఆవర ణలో ఏర్పాటు చేయడం జరిగింది.వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఎస్.ఎం.సి చైర్మన్ అత్తోట సుగుణ కుమారి విచ్చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 19వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజ



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 12:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం 19వ రోజు మంగళవారం మద్దుల వెంకటేశ్వరరావు- అనూరాధ దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురా లు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన పారాయణ మరియు సత్సంగము నిర్వహించారు.సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ శ్రావణమాసంలో మంగళవారం చాలా విశేషమైన రోజు అని గౌరీదేవిని పూజిస్తారని, వివాహం అయిన తర్వాత మహిళలు ఐదు సంవత్సరాలు మంగళ గౌరీ నోము నోచుకుంటారన్నారు. ఈ నోములో ముత్యైదువులను పిలిచి వాయనములు ఇచ్చుకొని వారి యొక్క ఆశీస్సులు పొందుతారు. సౌభాగ్యం కలగాలని మరియు కుటుంబం ఆనందంగా సాగాలని కోరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప గృహలక్ష్మి,మద్దుల నలిని,ఎండురి సూర్యప్రభ,దర్శి శశికళ, బూర్లె హేమ పద్మ, దివ్యశ్రీ,పుష్పావతి, కొత్త మాసు లలిత, మద్దుల పద్మజ,కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలకు పెరటి కోళ్లు పంపిణీ





**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 12**

మండల పరిధిలో ఎస్ హెచ్ జి గ్రూపులకి మంగళవారం వెలుగు కార్యాలయం ద్వారా పెరటి కోళ్లు పంపిణీ చేశారు ఒక యూనిట్ ధర 5000/ు గా 60 యూనిట్ లకు మూడు లక్షల రూపాయల మేర గ్రూప్ సభ్యులు అందించారు ఈ కార్యక్రమము మండల ఎంపీడీవో ఎం రాజేష్ బాబు చేతుల మీదుగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి పెంచుకునే విధంగా తోడ్పడుతుందని చెప్పారు, ఈకార్యక్రమంలో వెలుగు ఏపీఎం కే అంజి బాబు క్లస్టర్ సిసి లు, విజయలక్ష్మి, చిన్నయ్య,అనురాధ, వి ఓ ఎ లు వివిధ గ్రామ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు12**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి విచారించారు. రోగులకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని ఆయన ఆసుపత్రి సిబ్బందితో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, హాస్పటల్ సూపరింటెండెంట్ సురేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతుల అభివృద్ధికి కృషి చేసేయటం హర్షణీయం....

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు12**



స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క రాజకీయ పార్టీ కానీ, రాజకీయ నాయకులు కానీ పార్లమెంట్ లో సంచార జాతుల స్థితిగతుల గురించి వారి జీవన విధానం గురించి, వారి సమస్యల పరిష్కారం గురించి మాట్లాడిన దాఖలాలు లేవు. మొట్టమొదటిసారి బిజెపి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ పార్లమెంటులో విముక్త సంచార అర్ధ సంచార జాతులు గురించి మాట్లాడటం రక్షణీయమని సంచార జాతుల సంఘం నాయకులు అన్నారు. ఈ విముక్త సంచార అర్ధ సంచార జాతులు దేశంలో గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలు కలిగియుండి, నిస్వార్థంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన పోరాట యోధులు అని కీర్తించారు. కానీ ప్రస్తుతం ఈ జాతుల పరిస్థితి దుర్భరంగా ఉందని కనీసం ఉండటానికి స్థిరమైన ఇల్లు లేకపోవడం, వారి పిల్లలకు చదువులు చదివించలేకపోవడం, ఆధార్ కార్డు, ఓటు హక్కులాంటివి నేటికీ ఈ జాతులకు లేకపోవడం విచారకరమన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టబోతున్న కుల జనగణనలో భాగంగా విముక్త సంచార అర్ధ సంచార జాతులకు ఒక విభాగం ఏర్పాటు చేసి వీరి కులజనగణన చేయాలని పార్లమెంటులో డిమాండ్ చేశారు. అలాగే ఈ జాతులకు జరుగుతున్న అన్యాయాలను పరిష్కరిస్తూ అండగా ఉండడానికి జాతీయస్థాయిలో విముక్త సంచార అర్ధసంచారజాతుల శాశ్వత కమిషన్ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సీడ్ సంక్షేమ పథకం నిధులు ఈ సంచార జాతులకు అందాలి అంటే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి ఈ జాతులకు డిఎన్టి సర్టిఫికెట్ తప్పనిసరిగా ఇవ్వాలి అని సూచించారని మా సంచార జాతుల గురించి, మా స్థితిగతులు, జీవన విధానం గురించి మొట్టమొదటిసారి పార్లమెంటులో మాట్లాడిన బిజెపి జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ కి అఖిలభారత సంచార జాతుల అభివృద్ధి మండలి ఆంధ్రప్రదేశ్ తరపున రాష్ట్ర అధ్యక్షులు అన్నపరెడ్డి వెంకట్ ధన్యవాదాలు తెలియజేస్తూ, మా సంచార జాతులకు చరిత్రలో మరచిపోలేని రోజు అని, పార్లమెంట్ లో మా సంచార జాతులు గురించి మాట్లాడటం చాలా సంతోషం గా ఉందని కొనియాడారు.

# గోపసాని ప్రసాద్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 12**

కావలి పట్టణం టీచర్స్ కాలనీ కి చెందిన గోపసాని ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం ప్రసాద్ నివాసానికి చేరుకొని ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటేలా హర్ ఘర్ తిరంగా మేయర్ కోవెలమూడి రవీంద్ర

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.12**



10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన నిలిచేలా సమిష్టి కృషితో విజయవంతం చేయాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఈ నెల 14న చేపట్టనున్న హర్ ఘర్ తిరంగా జాతీయ జెండా ప్రదర్శనపై జిఎంసి, విద్యా శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత కమిషనర్ చాంబర్ లో మేయర్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కమిషనర్, జిఎంసి ఎస్ఈ, సిటి ప్లానర్, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ లు 14వ తేదీ చేపట్టే జాతీయ జెండా ప్రదర్శనకు గుర్తించిన రోడ్లు, ట్రాఫిక్ అంశాలపై చర్చించి, నగరంలో మదర్ థెరిస్సా విగ్రహం నుండి ఎల్వీఆర్ క్లబ్, కోరేటిపాడు జంక్షన్, ఐటిసి హోటల్, జెకెసి కాలేజి రోడ్, ఆర్టీఓ ఆఫీస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్-ఫేజ్ 2, చిల్లీస్ ధాబా జంక్షన్, లాడ్జి సెంటర్ ద్వారా తిరిగి మదర్ థెరిస్సా విగ్రహం వరకు రూట్ మ్యాప్ ని సిద్దం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాత్మకంగా గుంటూరు నగరంలో తొలిసారిగా 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన జరగనున్నదని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని, సమిష్టిగా విజయవంతం చేాలని కోరారు. అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన ద్వారా గుంటూరు నగరం జాతీయ స్థాయిలో ఖ్యాతిని చాటుతుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఆజాదీ అమృతోత్సవాల్లో భాగంగా ఈ నెల 14న మధ్యాహ్నం 3 గంటలకు 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన చేపడుతున్నామన్నారు. జాతీయ జెండా ప్రదర్శనలో నిర్దేశిత ప్రోటోకాల్ పాటించాలన్నారు. కార్యక్రమ విజయవంతంకు విద్యాశాఖ, జిఎంసి అధికారులు కేటాయించిన విధులను అంకిత భావంతో నిర్వహించాలని, నిర్లక్ష్యంగా ఉండేవారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే హర్ ఘర్ తిరంగా లో భాగంగా ఈ నెల 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసిన సూపర్వైజర్ విజయలక్ష్మి.**



**కావలి పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 12**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి మండలం గౌరవరం గ్రామంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, నులిపురుగుల వల్ల పిల్లలు పోషకాహార లోపంతో బాధపడతారని, ఎదుగుదల మందగిస్తుందని తెలిపారు. వీటిని నివారించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. గ్రామంలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ మాత్రలను తప్పకుండా వేయించాలని ఆమె కోరారు. నులిపురుగుల నివారణ వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, వారి చదువుపై కూడా దృష్టి పెట్టగలుగుతారని విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కృతజ్ఞతగా జరుపుతున్న ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి.... మాచర్ల నియోజకవర్గం రైతన్నలు.

**మాచర్లలో గురువారం నాడు రైతులు తలపెట్టిన ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి... స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.**

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 12**



అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు చేయూతనిచ్చే విధంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు వేసినందుకుగాను కృతజ్ఞతగా, నియోజకవర్గ కేంద్రమైన మాచర్లలో గురువారం మాచర్ల నియోజకవర్గ రైతన్నలు తలపెట్టిన ట్రాక్టర్స్ ర్యాలీలో నియోజకవర్గంలోని రైతన్నలు తమ తమ ట్రాక్టర్లతో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు, నియోజకవర్గం లోని రైతులు, మహిళా రైతులు వేలాదిగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 14వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్ గల శ్రీ పెద్ద ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వద్దకు చేరుకోవాలని, అనంతరం ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించుకున్న తరువాత ర్యాలీని స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొంటారని, ఈ ర్యాలీ పెద్ద ఆంజనేయ స్వామి వద్ద నుండి గుంటూరు రోడ్ లో గల మార్కెట్ యార్డ్ వరకు కొనసాగుతుందని, రైతన్నలు తలపెట్టిన ఈ ర్యాలీలో ప్రతి రైతన్న పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో తెలియజేశారు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి గొడుగులు పంపిణీ

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 12**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి చెన్నైకు చెందిన శ్రీమత్ రామానుజ కైనకర్య వారు గొడుగులను విరాళంగా ఇచ్చారు. ఆలయ అధికారి కృష్ణారెడ్డికి గొడుగులను అందజేశారు. వీటిని ఆలయ ఉత్సవాల సమయంలో లేదా ప్రత్యేక సందర్భాలలో వినియోగిస్తారు. దాతలకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

